క్లుప్తంగా

తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి



నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మాజీ ఎంపీ లింగయ్యయాదవ్

అర్వపల్లి : తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, కుంచమర్తి గ్రామ మాజీ సర్పంచ్ మన్నె దశరథ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో సోమవారం మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్యయాదవ్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ తదితరులు అతడి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రాష్ట్ర నాయకుడు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ రామ్మూర్తియాదవ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక



తిరుమలగిరిలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు

తుంగతుర్తి : మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పునూతన ప్రణీతజయచందర్‌రెడ్డి తన అనుచరులతో కలిసి సోమవారం తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, కాంగ్రెస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మాజీ ఎంపీటీసీ రేగటి రవి, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మద్ది కృష్ణమూర్తి, వెంకటేష్, నరేష్, దాయం ఝాన్సీరెడ్డి, మహేందర్, రామచంద్రు, సుదర్శన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రుద్రాభిషేకం



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

చివ్వెంల : మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామ శివారులోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ ఉమామహేశ్వర స్వామికి చైత్రమాస శివరాత్రి సందర్భంగా సోమవారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితుడు బ్రహ్మశ్రీ మంత్రమూర్తి మనోహర శర్మ మంత్రోచ్ఛరణతో స్వామి వారికి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ రామయ్య, బందకవి క్రిష్ణమోహన్, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన హెచ్‌ఎంకు సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఆత్మకూరు (ఎస్) : ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందిన శంకర్ నాయక్‌ను సోమవారం పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని అన్నారు. పదవీ విరమణ అనంతరం సమాజ సేవకు పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులు శ్రవణ్ కుమార్, జనార్దన్, ప్రతాప్, పరీక్షల విభాగం కమిషనర్ సీనయ్య, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆత్మకూరు పాఠశాల సిబ్బంది అన్నపూర్ణ చారి, దుర్గాప్రసాద్‌రెడ్డి, మల్లారెడ్డి, చంద్రశేఖర్, శిరీష, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురంలో సోమవారం గల్లీ క్రికెట్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని సీపీఎం మండల మాజీ కార్యదర్శి ఎల్లంల అవిలయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, సొనయ్య, నాగయ్య, నరేష్, మహేష్, టిల్లు, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో అపార నష్టం



ఆత్మకూర్ (ఎస్) : పాతర్లపహాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద లేచిపోయిన బైక్‌పాయింట్ రేకులు



ఆత్మకూరులో కూలిన కోళ్ల షెడ్



ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాములలో నేలరాలిన మామిడి కాయలను పరిశీలిస్తున్న అధికారులు



తుమ్మలపెన్‌పహాడ్‌లో తడిసిన ధాన్యం



చివ్వెంల : వట్టిఖమ్మంపహాడ్‌లో కూలిన చెట్టు, విద్యుత్ స్తంభం

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం కురిసిన ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన అపార నష్టాన్ని మిగిల్చింది. ప్రధానంగా ఈదురుగాలుల తీవ్రత పాతర్లపహాడ్, ఇస్తాళపురం, పాతర్లపహాడ్ ఎక్స్‌రోడ్డు, నెమ్మికల్, ఆత్మకూర్, ఏనుబాముల, కోటినాయక్‌తండా గ్రామాల్లో ఎక్కువగా ఉంది. పెద్ద ఎత్తున చెట్లు, విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఇస్తాళపురం, పాతర్లపహాడ్, ఎక్స్‌రోడ్డు, బోరింగ్‌తండా గ్రామాల్లో ఇళ్ల గోడలు కూలిపోయాయి. ఏనుబాముల, గట్టికల్, పాతర్లపహాడ్, పాతసూర్యాపేట, ఆత్మకూర్, కోటపహాడ్ గ్రామాల్లో మామిడితోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆత్మకూరులో అండెం వినోద్ అనే కౌలురైతు సాగు చేసిన 7ఎకరాల మొక్కజొన్న పంట నేలవాలింది. ఈ పంట ఒకట్రెండు రోజుల్లో కోసే దశలో ఉండగా మొత్తం దెబ్బతినడంతో రూ.2.50 లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు కౌలు రైతు వాపోయాడు. తుమ్మలపెన్‌పహాడ్, ఏపూరు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. పాతర్లపహాడ్ ఎక్స్‌రోడ్డు వద్ద 40 ఇళ్లు ఉండగా 15 ఇళ్ల పైకప్పులు లేచిపోయి ఇళ్లలోని సామగ్రి తడిచిపోయింది. ఐదుగురు పద్మశాలీలు కలిసి ఏర్పాటు చేసుకున్న మగ్గం షెడ్ లేచిపోయి యంత్రాలు తడిసి ముద్దయ్యాయి. దీంతో రూ.20 లక్షల వరకు నష్టం వాటిలినట్లు బాధితులు వాపోయారు.

చివ్వెంల : మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం రాత్రి వీచిన ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో ఇంటి పైకప్పులు లేచిపోయాయి. మామిడి, నిమ్మ తోటలు దెబ్బతిన్నాయి. రోడ్లపై చెట్ల కొమ్మలు విరిగి పడటంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో ఆదివారం రాత్రి వచ్చిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి మామిడి, నిమ్మ తోటలు దెబ్బతిన్నాయి. అధికారులు స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ఈదురు గాలులకు చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. స్థానిక చౌరస్తాలో ఓ ఇంటి మీద ఉన్న హోర్డింగ్ మొత్తం కూలిపోయింది. మండలంలోని పలు గ్రామాల్లో ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. తాటిపాములలో ఓ ఇంటి పైకప్పు లేచి మీద పడడంతో ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయ్యాయి. వారిని సూర్యాపేట ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.



ఆత్మకూరులో నేలవాలిన మొక్కజొన్న చేను



ఆత్మకూర్ (ఎస్) : కొత్తతండాలో కూలిన చెట్టు



తిరుమలగిరిలో నేల రాలిన మామిడి కాయలు

12శాతం రిజర్వేషన్ కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి



మున్యానాయక్‌తండాలో మాట్లాడుతున్న ఆర్డీఆర్

చివ్వెంల : గిరిజనులకు 12శాతం రిజర్వేషన్ కాంగ్రెస్‌తోనే సాధ్యమని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం సోమవారం మున్యానాయక్ తండా, రాజుతండా, పాండ్యానాయక్‌తండా, మోదిన్‌పురం, తిమ్మాపురం, బి.చందుపట్ల గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ పాలనతో రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. కార్పొరేట్ బీజేపీకి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. బీఆర్‌ఎస్ పదెళ్ల పాలనలో రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితులకు 3 ఎకరాల భూమి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో తండాలకు, మారుమూల గ్రామాలకు రోడ్లు, విద్యుత్ సౌకర్యం, తాగు, సాగునీరు ఇచ్చామని తెలిపారు. సూర్యాపేటకు కృష్ణా జలాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 హామీల్లో ఇప్పటికే 5 అమలు చేశామని, ఆగస్టు 15 లోపు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. 10 ఏళ్లు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి గ్రామాలు, తండాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, నాయకులు కొప్పుల వేణారెడ్డి, ధరావతు వీరన్న నాయక్, వేములపల్లి వాసుదేవరావు, గోదాల రంగారెడ్డి, చింతమళ్ల రమేష్ రెడ్డి, మధూకర్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమిని గెలిపించాలి

- రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



ప్రచారంలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

భానుపురి : దేశంలో రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ సోమవారం పట్టణంలోని 26, 25 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లపై బీజేపీ, బీఆర్‌ఎస్ విధానం ఏమిటో స్పష్టం చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల మాదిరిగానే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఐదు న్యాయ సూత్రాలను అమలు చేస్తుందన్నారు. మరోసారి మూడు రంగుల జెండాను నల్లగొండలో ఎగురవేసి జిల్లాను అభివృద్ధి చేసుకుందామని ప్రజలను కోరారు. అనంతరం ఇమాంపేట గ్రామానికి చెందిన అలదాసు సాయిలు, గిట్టబోయిన సీను, బాణాల వెంకన్న, మాచారం గ్రామానికి చెందిన వెంకన్న తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధరావత్ వెంకన్న నాయక్, వెలుగు వెంకన్న, షఫీఉల్లా, గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమణారెడ్డి, వల్దాస్ దేవేందర్, కృష్ణ, యాట వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని రాజాబహదూర్ వెంకట్రామిరెడ్డి ఉన్నత పాఠశాలకు చెందిన 1990–91 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులంతా ఒకచోట కలిసి వారి గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులు సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రావు, ఇమామ్, భిక్షపతిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మదర్ డైయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, సరికొండ రామకృష్ణ, గోపికృష్ణ, రాజేష్‌రెడ్డి, హరీష్‌రాజు, మంజుల, హిమబిందు, దీపిక, పద్మ, హరిత, సరిత తదితరులు పాల్గొన్నారు.

సంకినేని సమక్షంలో బీజేపీలో చేరిక



సూర్యాపేట : కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వర్‌రావు



తుంగతుర్తి : బండరామారంలో..

సూర్యాపేట : సూర్యాపేట పట్టణ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలు 10 మంది సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సంకినేని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మెరుగు లక్ష్మణ్, శిరసనగండ్ల శ్రీను, ఎండీ సైదా, గూగులోత్ ఉపేందర్, పాముల సతీష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఎండీ అబిద్, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, మాజీ కౌన్సిలర్ రంగినేని లక్ష్మణరావు, పట్టణ నాయకుడు లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సోమవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వీరబోయిన రమేష్, బొల్లోజు నరేష్‌లతో పాటు మరికొంత మందికి సంకినేని వెంకటేశ్వర్‌రావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సంకినేని వరుణ్‌రావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబు, గాజుల మహేందర్, గడ్డం ఉప్పలయ్య, వెంకన్న, పుప్పాల శ్రీనివాస్, బోనగిరి రాజు, బయ్య మహేందర్, లింగమల్లు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సౌడమ్మ జాతర దిష్టి పూజ

సూర్యాపేట : మండలంలోని టేకుమట్ల గ్రామంలో ఈ నెల 19న చౌడమ్మ తల్లి జాతర ప్రారంభం కానుంది. దీంతో యాదవులు సోమవారం దిష్టి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ వేడుకల్లో వట్టె జానయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

పెన్‌పహాడ్ : అనంతారం, మహ్మదాపురం, దుబ్బతండా, నూర్జహాన్‌పేట గ్రామాల్లో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన వర్షానికి విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. విద్యుత్ సిబ్బంది సోమవారం నూతన స్తంభాలను ఏర్పాటు చేశారు. గాజుల మల్కాపురం, మాచారం, దూపహాడ్, దుబ్బతండా గ్రామాల్లో విద్యుత్ తీగలు తెగిపోవడంతో వాటిని సరిచేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు.

పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న బీజేపీ

- సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జున్‌రెడ్డి



లింగంపల్లిలో ప్రచారం చేస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నూతనకల్ : ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను విస్మరించి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తోందని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్ గెలుపు కోసం నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. పది సంవత్సరాలు దేశాన్ని పాలించిన బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. కులం, మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టిన బీజేపీని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి, దండా వెంకట్‌రెడ్డి, వేల్పుల వెంకన్న, అవిరె అప్పయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సానబోయిన ఉపేందర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

- పెన్‌పహాడ్ ఎంపీపీ నెమ్మాది భిక్షం



కొత్తగూడెంలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెన్‌పహాడ్ : హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. సోమవారం చెట్లముకుందాపురంలో ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : నల్లగొండ బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల క్రిష్ణారెడ్డిని గెలిపించాలని సోమవారం రోళ్లబండ తండాలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

నూతనకల్ : కాంగ్రెస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం చిల్పకుంట్లలో ప్రచారంలో మాట్లాడారు.

తిరుమలగిరి : బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని వెలిశాల గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు.

తుంగతుర్తి : క్యామ మల్లేష్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య కోరారు. సోమవారం వెలుగుపల్లి, కేశవాపురం, బోరబండ, రాజన్నతండాలో ప్రచారం నిర్వహించారు.

అర్వపల్లి : భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేష్‌కు ఓట్లేసి గెలిపించాలని కోరుతూ కొత్తగూడెంలో సోమవారం ప్రచారం నిర్వహించారు.

మద్దిరాల : క్యామ మల్లేష్ యాదవ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రజాక్ అన్నారు. సోమవారం రెడ్డిగూడెంలో ప్రచారం నిర్వహించారు.

నాగారం : భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య కోరారు. సోమవారం పసునూర్‌లో ప్రచారం నిర్వహించారు.

జహంగీర్ గెలుపు కోసం ప్రచారం

అర్వపల్లి : భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రామన్నగూడెంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు చెరుకు ఏకలక్ష్మి, వీరబోయిన రవి, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, వజ్జె సైదులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు యాదగిరిరావు కోరారు. సోమవారం వెలుగుపల్లిలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర శ్రీనివాస్, ధర్మానాయక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



అడివెంల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ, డీపీఎం



నాగారం : మామిడిపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ మధుసూదనరాజు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని అడివెంల, తిమ్మాపురం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఓ మధుసూదన్‌రాజు, డీపీఎం లక్ష్మీనారాయణ సోమవారం పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్లను పరిశీలించారు. కొనుగోళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులను కోరారు. కాంటాలైన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు ఎగుమతి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం వలిశెట్టి మల్లేష్, వీఓఏ దేవరకొండ విజయ, నిర్వాహకులు పాల్గొన్నారు.

నాగారం : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని డీఆర్‌డీఓ మధుసూదనరాజు అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కాంటా అయిన ధాన్యాన్ని వెంటనే లారీలలో మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయనతో పాటు డీపీఎం లక్ష్మీనారాయణ, ఏపీఎం శోభారాణి, సీసీ రామయ్య, రైతులు తదితరులు ఉన్నారు.

పిడుగుపాటుకు ఎద్దు మృతి

నాగారం : పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందిన సంఘటన మాచిరెడ్డిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన ఈదురు గాలుల బీభత్సానికి మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామంలో శీల శ్రీశైలంకు చెందిన ఎద్దుపై పిడుగు పడింది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.70వేల వరకు ఉంటుంది బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరాడు.

బీజేపీ నాయకుల పరామర్శ

అర్వపల్లి : మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన బీజేపీ మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్ తండ్రి మల్లయ్య అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. దీంతో అతడి మృతదేహానికి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ నివాళులర్పించారు. మృతుడి కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మీలా కిష్టయ్య, కూర శంకర్, గాజుల మహేందర్, బైరబోయిన నాగయ్య, ఉగ్గం రాములు, బడుగుల శ్రీను, లింగయ్య, మన్నె యాదగిరి తదితరులు ఉన్నారు.

బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ప్రచారం

తుంగతుర్తి : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ కోరారు. సోమవారం కొత్తగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసీం, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొండగడ్పుల శ్రీనివాస్, కాసర్ల రాఖీ పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని సోమవారం తిమ్మాపురంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మీలా కిష్టయ్య, నల్లగుంట్ల వెంకట్రావు, నూకల శ్రీకాంత్ పాల్గొన్నారు.

నూతనకల్ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి, బీజేపీని గెలిపించాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. సోమవారం వెంకెపల్లిలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు, పాల్వాయి రాము, మధు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : అడివెంల గ్రామానికి చెందిన ఉత్తర్ల సత్తయ్య భార్య సక్కుబాయి ఇటీవల సూర్యాపేటలో గ్యాస్ సిలిండర్ పేలి మృతిచెందింది. దీంతో మృతురాలి కుటుంబానికి సోమవారం గ్రామ మత్స్య కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బంటు యాదగిరి, ఉపాధ్యక్షుడు బండారు నాగరాజు, సభ్యులు పేరెల్లి లింగయ్య, బోయపల్లి సైదులు, ఉత్తర్ల వెంకన్న, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

లక్ష మెజార్టీ అందించాలి

మద్దిరాల : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మందుల సామేల్ తనయుడు మందుల సూర్య కిరణ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లు అశోక్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, వల్లపు రమేష్, శ్రీనివాస్, యాకయ్య, కోటేష్, కాశయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరిలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌ని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు సోమవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కసిరెడ్డి రాంరెడ్డి, నాతి వీరమల్లుగౌడ్, నాతి వెంకన్నగౌడ్, ముదిరెడ్డి శేఖర్‌రెడ్డి, సందీప్, కర్ణాకర్, వల్లాల భానుప్రసాద్, జంపాల రవి, జాన్‌వెస్లీ, సురేష్, దారం రవి తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తిమ్మాపురంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేములకొండ ఉప్పలయ్య, రత్నం లక్ష్మాజి, కొణతం కరుణాకర్‌రెడ్డి, బీరవోలు వాసుదేవరెడ్డి, చినతిరుమలరావు, బొడ్డు వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.